పెన్ పవర్
ప్రకాశం

### క్యాన్సర్‌పై అవగాహన కల్పనకు

## స్వచ్ఛంద సంస్థలు ముందుండాలి : సినీ నటి గౌతమి



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 18 :** క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తో సాధ్యం అని, ముందస్తు పరీక్షలు ద్వారా క్యాన్సర్ ను గుర్తించవచ్చని సినీ నటి గౌతమి పేర్కొన్నారు. మంగళవారం మద్దిపాడు మండలం ఏడుగండ్లపాడు లో జరిగిన క్యాన్సర్ అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. లైఫ్ అగైన్ ఫౌండేషన్ చైర్మన్ ప్రముఖ సినీ నటి గౌతమి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుత ప్రతి గ్రామంలో వైద్య శాఖ వారితో కలిసి స్వచ్ఛంద సంస్థలు కూడా అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా సాంత్వన సేవా సమితి డైరెక్టర్ చేసిన పలు అవగాహన కార్యక్రమలను ఆమె పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు జిడుగు అనిల్, ప్రకాష్, విజయ్ పాల్గొన్నారు.

### నగర పంచాయతీ కమిషనర్

## వెంకటదాస్ బదిలీ



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 18 :** గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ డి.వెంకట దాసు నంద్యాల మున్సిపాలిటీ అసిస్టెంట్ కమిషనర్‌గా బదిలీ గిద్దలూరు నగర పంచా యతీ నూతన కమిషనర్‌గా ఐ.శ్రీని వాసులు నియామకం. ఐ.శ్రీని వాసులు ప్రస్తుతం గుడివాడ మున్సిపాలిటీ మేనేజర్‌గా పనిచేస్తున్నారు.

## 100 కేజీల గంజాయి పట్టివేత

### గంజాయి రవాణా చేస్తే కఠిన చర్యలు

### డీఎస్పీ బాలసుబ్రమణ్యం

**– కందుకూరు పోలీసులను అభినందించిన ఎస్పీ కృష్ణ కాంత్**




**కందుకూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 18 :** గంజాయి రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కందుకూరు డిఎస్పీ సిహెచ్ వి బాల సుబ్రమణ్యం హెచ్చరించారు. సోమవారం కందుకూరు డిఎస్పీ కార్యాలయంలో గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన ముద్దాయిలతో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి బాల సుబ్రమణ్యం మాట్లాడుతూ ఒరిస్సా నుంచి తమిళనాడుకు గంజాయి రవాణా జరుగుతుందని తమకు అందిన సమాచారం ప్రకారం కందుకూరు సిఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉలవపాడు ఎస్సై అంకమ్మ వారి సిబ్బంది వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఉలవపాడు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద మహేంద్ర కారులో గంజాయి రవాణా జరుగుతుందని గుర్తించి కారులో నుంచి తరువాయి 4లో..

# ముందుగా గుర్తిస్తే క్యాన్సర్ నివారణ సాధ్యమే

### – రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్

### – ముందుగా గుర్తిస్తే క్యాన్సర్‌పై గెలుపు సాధ్యమే.. సినీ నటి గౌతమి





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 18 :** సరైన అవగాహన, సత్వర వైద్యంతో క్యాన్సర్ ను జయించవచ్చని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. ఈ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. క్యాన్సర్ పై అవగాహన కోసం మద్దిపాడు మండలం ఏడుగుండ్లపాడు గ్రామంలో మంగళవారం నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షలు, బహిరంగ సభలో సినీ నటి, లైఫ్ ఎగెయిన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకురాలు గౌతమితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధులను ఎదుర్కోవటం నేడు పెద్ద సవాలుగా మారిందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న మరణాల్లో 17 శాతం క్యాన్సర్ కు సంబంధించిన వేనని అన్నారు. తాను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారి సంతకాలు చేసిన రెండు ఫైళ్లలో ఒకటి క్యాన్సర్ కు సంబంధించినది కాగా, మరొకటి ఆర్.బీ.ఎస్.కే. కు సంబంధించిన ఫైలు అని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోనే 18 ఏళ్లు పైబడిన మహిళలందరికీ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా మూడు రకాల క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిం చాలని గత ఏడాది నవంబర్ 14న ప్రక్రియ ప్రారంభించామ న్నారు. నోరు, రొమ్ము, గర్భాశయ ముఖద్వారము ( సర్వైకల్ ) క్యాన్సర్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆరు నెలల్లో 4.7 కోట్ల మందికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటి వరకు కేవలం 95 లక్షల మంది మాత్రమే ఈ పరీక్షలు చేయించుకున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజల్లో అవగాహన లేకపోవడమే దీనికి కారణమని ఆయన వ్యాఖ్యానించారు. క్యాన్సర్లలో 63% నివారించుకోవచ్చు అని, మిగతా 37% జన్యుపరమైన కారణాల వలన నివారణ కష్టం అన్నారు. పరీక్షలు చేయించుకున్న వారిలో 37 వేల మందికి నోటి, 26 వేల మందికి పైగా గర్భాశయ ముఖద్వారం, 25 వేల మంది రొమ్ము క్యాన్సర్ కు సంబంధించిన అనుమానిత లక్షణాలు బయటపడ్డాయి అన్నారు. ప్రారంభ దశలో గుర్తించగలిగితే క్యాన్సర్‌ను జయించవచ్చని మంత్రి చెప్పారు. ఏడుగుండ్లపాడు గ్రామంలో 329 మందికి స్క్రీనింగ్ చేయగా 11 క్యాన్సర్ అనుమానత కేసులను గుర్తించామని, వీటిలో పది నోటికి సంబంధించి నవి కాగా, ఒకటి రొమ్ముకు సంబంధించిన కేసు అని ఆయన తెలిపారు.







అందుకే క్యాన్సర్ ను ప్రాథమిక దశలో గుర్తించాలనే విషయంపై ప్రజల్లో, ముఖ్యంగా మహిళల్లో అవగాహన కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు.

**నాదీ క్యాన్సర్ బాధిత కుటుంబమే..**

చివరి దశలో క్యాన్సర్ ఉందని తెలిశాక ఎంత డబ్బు ఖర్చుపెట్టినా ప్రయోజనం ఉండదని, అందుకే ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. నా తల్లీ, అక్కా క్యాన్సర్ కారణంగా మరణించి నందునే రాష్ట్రంలో ఏ ఒక్క మహిళా క్యాన్సర్ తో మరణించకూడదన్న లక్ష్యంతో దీనిపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించేందుకే మంత్రిగా మీ ముందుకు వచ్చానని ప్రకటించారు. క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకునేందుకు మహిళలు మొహమాట పడుతున్నారని ఆయన అన్నారు. క్యాన్సర్ ను జయించి ఈ వ్యాధిపై ప్రజల్లో, ముఖ్యంగా మహిళల్లో అవగాహన కల్పిస్తున్న సినీనటి గౌతమిని ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. క్యాన్సర్ పై అవగాహన, నివారణ కార్యక్రమాలతో పాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు గుండెపోటు వస్తే వారి ప్రాణాలు నిలిపేలా గంటలోపే వేసేలా రూ.45 వేల విలువైన ఇంజక్షన్లను కూడా ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా అందుబాటులో ఉంచినట్లు మంత్రి చెప్పారు. దీనికి సంబంధించిన స్టెమీ కార్యక్రమంలో భాగంగా 1968 మంది ప్రాణాలను కాపాడగలిగామన్నారు.

**ధైర్యంగా ముందుకు...**

క్యాన్సర్ అని తెలియగానే నిరాశ, నిస్పృహలోకి జారిపోవడం సరికా దని సినీనటి గౌతమి అన్నారు. ధైర్యంగా ముందుకు తరువాయి 4లో..

## ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ని అఖండ మెజార్టీతో గెలిపించండి

### – ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 18 :** ఉమ్మడి గుంటూరు – కృష్ణ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో ఈ రోజు బాపట్ల నియోజకవర్గం బాపట్ల పట్టణం లోని ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ఉపాధ్యాయుతో సమావేశం నిర్వహించి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ మానం నాగేశ్వరరావు ,బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివ నారాయణ, సజ్జా హేమలత, బాపట్ల పట్టణ బిజెపి అధ్యక్షులు బాల నారాయణ, ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### బాపట్ల టౌన్ సీఐ రాంబాబు

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 18 :** బాపట్ల జిల్లా ఎస్పీ తుషారి డూడి ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు నేతృత్వంలో బాపట్ల పట్టణ సీఐ రాంబాబు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో యాంటీ ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ రాంబాబు మాట్లాడుతూ విద్యార్థిని లకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మరియు ర్యాగింగ్ పై పూర్తి అవగాహన కలిగివుండాలని





అన్నారు అదేవిదంగా గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి బాలికలకు పూర్తి అవగాహన కలిగించారు. మార్చిలో పదోవ తరగతి, ఇంటర్ వారికి పరీక్షలు ఉన్నందున ప్రతి ఒక్కరు బాగా చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ ఎస్సై చంద్రవతి,కళాశాల ప్రిన్సిపాల్ భవాని దేవి, లెక్చరర్ విజయలక్ష్మి, లాయల్ శిరీష, కౌన్సిలర్ బేబీ, సుకన్య, చైల్డ్ ప్రొడక్షన్ ఆఫీసర్ రేణుక, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లినగరం హైస్కూల్లో ఘనంగా ఆంగ్ల భాషా వారోత్సవాల వేడుకలు

### ఆంగ్ల భాష ఆవశ్యకత, ప్రాముఖ్యతపై విద్యార్థులకు వకృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహణ

### మాతృభాష తెలుగు, జాతీయ భాష హిందీతో పాటు అంతర్జాతీయ భాష ఇంగ్లీషు ప్రాముఖ్యత కూడా గొప్పది



**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 18 :** మాతృభాష తెలుగు, జాతీయ భాష హిందీ తోపాటు అంతర్జాతీయ భాష ఇంగ్లీష్ భాష ఆవశ్యకత, ప్రాముఖ్యత ఎంతో గొప్పదని అల్లినగరం హై స్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నెల కుర్తి వెంకటనారాయణ పేర్కొన్నారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి మంగళవారం సెలవులో ఉన్నందువల్ల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నేలకుర్తి వెంకటనారాయణ భాషా వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం ఆ పాఠశాలలో అంతర్జాతీయ భాష ఆంగ్ల భాష యొక్క గొప్పతనాన్ని ఆవశ్యకతను చాటుతూ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఆ సందర్భంగా ఆంగ్ల భాషపై మక్కువ, ఉత్సాహం, పట్టు సాధించేందుకు వీలుగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించారు. వకృత పోటీల సందర్భంగా విద్యార్థులు ఆంగ్లంలో ఉపన్యసించిన తీరుకు ఆ పాఠశాల ఉపాధ్యాయులు మంత్రముగ్ధులయ్యారు.

అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయులు వనిపెంట శివరాం మాట్లాడుతూ, మాతృభాష తెలుగు నేర్చుకోవడం వలన ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు మనం పరిమితమవుతామని ,జాతీయ భాష హిందీ నేర్చుకోవడం వలన మన దేశానికి పరిమితం అవుతామని, అయితే ఆంగ్ల భాష నేర్చుకోవడం వలన యావత్ ప్రపంచం మొత్తం తిరిగి రావడానికి, కార్యకలాపాలు సాగించుకోవటానికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. అమెరికా లాంటి పెద్ద పెద్ద దేశాలలో ఉద్యోగాలు చేయడానికి తప్పనిసరిగా ఆంగ్ల భాష అవసరమని తెలిపారు.అంతేకాక సాఫ్ట్వేర్ రంగాల్లో కూడా ఆంగ్ల భాషకు ఎంతో ప్రాధాన్యత ఉన్నదని, అందువల్ల విద్యార్థులు మాతృభాష ,జాతీయ భాషతో పాటు ఆంగ్లభాష నేర్చుకోవడానికి ఆ భాష పై పట్టు సాధించడానికి కృషి చేయాలని కోరారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు నారాయణ, కోటేశ్వరరావు, సుజాత, చంద్రమోహన్, శివరాం, ప్రకాశరావు, గురువయ్య ,బోధనేతర సిబ్బంది ఫకీరయ్య, అశ్వినీ దేవి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.








## స్పెషల్ ఆధార్ క్యాంపును తనిఖీ చేసిన ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు

### నేడు, రేపు కూడా గుడ్లూరు-1లో ప్రత్యేక సేవలు

**గుడ్లూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 18 :** మండల కేంద్రమైన గుడ్లూరులోని సచివాలయం-1లో జరుగుతున్న ప్రత్యేక ఆధార్ క్యాంపును ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు తనిఖీ చేశారు. అక్కడ జరుగుతున్న ఆధార్ సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామ మరియు వార్డు సచివాలయముల శాఖ, డైరెక్టర్ వారి ఆదేశాల ప్రకారం రాష్ట్రంలో 0 నుండి 6 సంవత్సరాల వయసు గల వారికి కొత్తగా ఆధార్ నమోదు చేయుటకు మరియు 5 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల వయసు గల వారికి బయోమెట్రిక్ అప్డేట్ లక్ష్యంతో ఆధార్ స్పెషల్ క్యాంపులు నిర్వహిస్తున్నారని తెలిపారు. దీనిలో భాగంగా మండలం పరిధిలో ఈ నెల 18 నుండి 28 వరకు వివిధ సచివాలయాలలో ప్రత్యేక ఆధార్ సేవలు ఇప్పటికే ప్రకటించి ఉన్నాయని, ఆయా సమయాలలో ఆ ప్రాంత ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ తెలియజేశారు.





### శ్రీశైల మందిరం.. శ్రీ మల్లికార్జునం..

### శ్రీశైల మహా పుణ్యక్షేత్రాన్ని చూసొద్దాం రండి

ఈనెల 19 నుండి

మార్చి రెండో తేదీ వరకు బ్రహ్మోత్సవాలు

వార్త లోపలి పేజీలో..

## మొదటి ప్రాధాన్య ఓటు ఆలపాటికి వేయండి

### మాజీ ఎంపిటిసి బాజీ పిలుపునిచ్చారు



పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 18 : ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం, బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ సూచనలతో కర్లపాలెంలో కృష్ణా గుంటూరు ఎమ్మెల్సీ కూటమి గ్రాడ్యుయేట్ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించాలని కోరుతున్న కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు యేపూరి భూపతి రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజీ, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పిట్ల వసంత రెడ్డి, కర్లపాలెం జెడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, కర్లపాలెం ఉపసర్పంచ్ పఠాన్,మాజీ సర్పంచ్ బొద్దుకురి విజయ,మాజీ ఎంపీటీసీ కట్టా సుజాత, కర్లపాలెం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కుమ్మరికుంట దాసు, బాపట్ల నియోజకవర్గం ఐటీడీపీ నెంబర్ మేకల యిర్మీయా కర్లపాలెం మండల జనసేన ఉపాధ్యక్షులు చిలకల సురేంద్ర బాబు,గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## ముండ్లపాడులో పొలం పిలుస్తోంది



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 18 :** గిద్దలూరు మండలం ముండ్లపాడు, బురుజుపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి వై విజయ భాస్కర్ రెడ్డి. ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ "ఫార్మర్ రిజిస్ట్రీ" వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కేంద్ర ప్రభుత్వము "ఫార్మర్ రిజిస్ట్రీ " కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని.దీని ద్వారా ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను (ఐడి నంబర్) కేటాయించటం జరుగుతుందన్నారు.

**ముఖ్య ఉద్దేశ్యం :** రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉదేశ్యం అన్నారు. గ్రామ వ్యవసాయ, ఉద్యాన, పట్టుపరిశ్రమ సహాయకులు ఫార్మర్ రిజిస్ట్రీ వెబ్సైట్లో రైతుల వివరాలు నమోదు చేస్తారన్నారు. రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత రైతుకు ప్రత్యేక సంఖ్యను కేటాయిస్తారు. అన్ని రైతు సేవా కేంద్రాల్లో వెసలు బాటను కల్పించారు. భూమి గల రైతు, కౌలు రైతు, వ్యవసాయ కూలీ, వ్యవసాయ ఆధారిత వృత్తులపై జీవించేవారు అర్హులన్నారు. రైతు ఆధార్ సంఖ్య, పట్టాదారు పాసుబుక్, చరవాణి నంబర్అవసరమన్నారు.

1.పీఎం కిసాన్ చెల్లింపులు
2.అన్నదాత సుఖీభవ
3.పంటల భీమా
4.పంట రుణాలపై వడ్డీ రాయితీ 5.రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు,
6.రాయితీ పై సూక్ష్మ పోషకాలు,
7.సూక్ష్మసేద్యం పై రాయితీ,
8.పంట రుణాలు
9.పెట్టుబడి సాయం...... మొదలైనవి ఫార్మర్ రిజిస్ట్రీ నెంబర్ ఉన్నవారికి అందించడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 25 వ తేది లోపు మండలం లోని అందరూ నమోదు చేసుకోగలరు. గ్రామ సభ అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఫార్మర్ రిజిస్ట్రీ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి విష్ణుప్రియ, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు రవి చంద్రుడు, కిరణ్మయి, రైతులు పాల్గొన్నారు.

### అంగన్వాడి స్కూల్ కేంద్రానికి ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేసిన

## సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ షేక్షావలి



**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఫిబ్రవరి 18 :** మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం –3 నందు అంగన్వాడీ కేంద్రంలోని చిన్న పిల్లలకు మంచినీరు త్రాగేందుకు, భోజనం చేసేందుకు ప్లేట్లు కొరతఉందని పెద్ద దోర్నాల సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ షేక్షావలి దృష్టికి అంగన్వాడీ టీచర్ అమల తీసుకొని వెళ్లడంతో సహృదయంతో స్పందించిన పెద్ద దోర్నాల సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు 45 మంది విద్యార్థినీ విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేశారు, ఇలాంటి కార్యక్రమాలు చేయడంలో పెద్దదోర్నాల సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ ముందుంటుందని సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్షావలి పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ అమల సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్షావలికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ షేక్షావలి, సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇమామ్, మౌజన్ల వేతనాలకు రూ.45 కోట్లు విడుదల

### - టిడిపి మైనారిటీ సెల్ రాష్ట్ర నాయకులు హనీఫ్ ఖాన్ హర్షం

**కార్పొరేషన్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 18 :** 2024-2025వ ఆర్థిక సంవత్సరంలో ఇమామ్, మౌజన్లకు అందాల్సిన గౌరవ వేతనాల నిధుల్లో 6 నెలలకు గాను రూ.45 కోట్లు వక్ఫ్ బోర్డుకు విడుదల చేయాలని మైనార్టీ వెల్ఫేర్ కమిషనర్ కు సూచిస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై టిడిపి మైనారిటీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి పఠాన్ హనీఫ్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రంజాన్ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇమామ్, మౌజన్లకు శుభవార్త తెలిపిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని.. ఇమామ్ లకు నెలకు రూ.10 వేలు, మౌజన్లకు నెలకు రూ.5 వేలు చొప్పున అందించను న్నట్లు తెలిపారు. తద్వారా రాష్ట్రంలోని 5వేల మంది మసీదుల్లో ఉన్న ఒక్కో ఇమాము రూ.60వేలు, మౌజన్లకు రూ.30వేల చొప్పున అందుతాయన్నారు. గౌరవ వేతనాల నిధుల విడుదల చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి, తమవంతుగా సహకరించిన ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు కి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## ముందుగా గుర్తిస్తే క్యాన్సర్ నివారణ సాధ్యమే





**(3వ పేజీ తరువాయి)** సాగాలని పిలుపునిచ్చారు. జీవితంలో ఎదురవుతున్న ఎన్నో పోరాటాలలో విజయం సాధిస్తున్న మీకు క్యాన్సర్ పైన విజయం సాధించడం పెద్ద కష్టమేమి కాదని ప్రజల్లో స్ఫూర్తిని నింపారు. 25 ఏళ్ల క్రితం తన తల్లి చనిపోయారని, ఆ బాధలో ఉన్న తనకు మరో నాలుగేళ్లకే రొమ్ము క్యాన్సర్ వచ్చిందని గౌతమి చెప్పారు. అప్పటికి తన కుమార్తె వయసు ఐదేళ్ల లోపేనని అన్నారు. తల్లిని కోల్పోయిన తాను ఆ బాధ తన బిడ్డకు రాకూడదని ధైర్యంతో క్యాన్సర్కు వైద్యం చేయించుకున్నానని తెలిపారు. శరీరంలో ఏమాత్రం మార్పు కనిపించినా నిర్లక్ష్యం చేయొద్దని, పరీక్షలు చేయించుకోవడంలో సిగ్గు పడరాదని ఆమె అన్నారు. సకాలంలో పరీక్షలు, సత్వర వైద్యం, మనో ధైర్యంతో క్యాన్సర్ పై తాను విజయం సాధించాలని తెలిపారు. ఈ దిశగా వైద్య సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పరీక్షలు చేసేలా చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం ఉన్నందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు అదృష్టవంతులని ఆమె వ్యాఖ్యానించారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో 4,07,85,186 మంది 18 ఏళ్లు నిండిన ప్రజలు ఉన్నారని, వీరిలో 94,99,268 మందికి ఇప్పటివరకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామని తెలిపారు. వీరిలో 37 వేలకు పైగా నోటి, 24 వేలకు పైగా రొమ్ము, 26 వేలకు పైగా గర్భాశయ ముఖ ద్వార అనుమానిత కేసులను గుర్తించామన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకునే విషయంలో ప్రజల్లో అపోహలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగానికి ప్రజలు కూడా సహకరించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణకు సహకరించాలని కోరారు. సంతనూతలపాడు శాసన సభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్ మాట్లాడుతూ జీవనశైలి మార్చు కుని, అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకుని, చికిత్స పొందటం ద్వారా క్యాన్సర్ను అధిగమించవచ్చని చెప్పారు. ఈ దిశగా అవగాహన కల్పించేందుకు తమ నియోజకవర్గానికి వచ్చిన మంత్రి సత్య కుమార్, సినీనటి గౌతమి, జిల్లా యంత్రాంగానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. క్యాన్సర్ నివారణకు అవసరమైన స్క్రీనింగ్ చేయించుకుంటామని స్థానికులతో ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ దిశగా ఏర్పాటు చేసిన పాయింట్ వద్ద అతిథులు సెల్ఫీ దిగారు. గ్రామంలో స్క్రీనింగ్ నిర్వహణ శిబిరాన్ని పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమ రాష్ట్ర నోడల్ ఆఫీసర్ కె.శ్యామల, మాజీ శాసనసభ్యులు దారా సాంబయ్య, జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు, డి.ఎం. హెచ్.వో.టి.వెంకటేశ్వర్లు, డి.సి.హెచ్.ఎస్. సూరిబాబు, ఆర్.బీ. ఎస్.కె.డి.పి.ఎం. డాక్టర్ భగీరధి, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, స్థానిక సర్పంచ్ శిల్ప సౌందర్య, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 100 కేజీల గంజాయి పట్టివేత

**(3వ పేజీ తరువాయి)** ఇద్దరు నిందితులు పరారీ అయ్యారు. మరో ఇద్దరు నిందితులు పట్టుపడ్డారని డీఎస్పీ మీడియా ముందు హాజరు పరిచారు. ఇద్దరు నిందితుల్లో ఒకరు ఇల్లపు నాగేశ్వరరావు, తాడి సత్యనారాయణ వీరు పాత ముద్దాయిలు, వీరిపై అనేక కేసులు నమోదయి ఉన్నాయని తెలిపారు. కారు డోర్లలో, స్పీకర్ల బాక్స్ లో 95 గంజాయి ప్యాకెట్లు పెట్టారని, అవి మొత్తం 100 కిలోలు ఉన్నాయని తెలిపారు. కారును రెండు సెల్ఫోన్లను సీజ్ చేశామని తెలిపారు. నెల్లూరు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఆదేశాలతో వీరిని పట్టుకున్నామని తెలిపారు. గంజాయి రవాణా చేస్తున్న వారిని కందుకూరు సిఐ కి, ఉలవపాడు ఎస్ఐకి ఎస్పీ ప్రశంసా పత్రాలు అందజేస్తారని తెలిపారు. ముద్దాయిలను విచారించి పారిపోయిన ఇద్దరినీ పట్టుకుంటామని డిఎస్పి తెలిపారు. గంజాయి తో పట్టుపడితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు.

## తెలుగుదేశం పార్టీలో చేరిన ముక్తాపురం వైసిపి సర్పంచ్ వెంకటరమణారెడ్డి

### గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరి టిడిపి కండువా కప్పుకున్న వెంకటరమణారెడ్డి

### కూటమి ప్రభుత్వంలో సర్పంచులకు సముచిత న్యాయం, గౌరవం ఉంటుంది

### గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి





**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 18 :** కొమరోలు మండలం ముక్తాపురం గ్రామ వైసీపీ సర్పంచ్ రావి పాటి వెంకటరమణారెడ్డి తన అనుచర వర్గంతో కలసి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ముక్తాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా వైసీపీ బలపరిచిన అభ్యర్థిగా వెంకటరమణారెడ్డి ఎన్నికయ్యారు. కాగా సోమవారం సాయంత్రం గిద్దలూరు లోని శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముక్తాపురం సర్పంచ్ వెంకట రమణారెడ్డి తన అనుచర వర్గంతో కలసి శాసనసభ్యులు అశోక రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరగా, ఎమ్మెల్యే అశోక్ రెడ్డి వారికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీ లోనికి ఆహ్వానించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో గ్రామ పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యమై పోయిందని, సర్పంచులకు ఎలాంటి అధికారాలు, హక్కులు, గౌరవం లేకుండా చేసిందని, దీనితో సర్పంచులు ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయారని పేర్కొన్నారు.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులు మంజూరు చేసి, సర్పంచులకు సముచిత న్యాయం ,గౌరవం కల్పిస్తున్నదని పేర్కొన్నారు. దీనితో ముక్తాపురం సర్పంచ్ వెంకట్ రమణారెడ్డి కూటమి ప్రభుత్వ కార్యక్రమాలపై ఆకర్షితులై టిడిపిలో చేరారని వివరించారు. ఆ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, కొమరోలు మండల సీనియర్ టిడిపి నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి ,పట్టణ కన్వీనర్ బిజ్జాల తిరుమల రెడ్డి, టిడిపి నాయకులు గోడి ఓబుల్ రెడ్డి, జయరామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడి టీచర్లకు జ్ఞాన జ్యోతి ఎఫ్ఎల్ఎన్పై

# శిక్షణా తరగతులు ప్రారంభం

### కొమరోలులోని ప్రభుత్వ హైస్కూల్లో శిక్షణా తరగతులు ప్రారంభించిన కోర్స్ డైరెక్టర్ , ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం

### 75 మంది అంగన్వాడీ టీచర్లకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు - 120 రోజుల కోర్సు పరిచయంతో ప్రారంభమైన శిక్షణ తరగతులు





**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 18 :** కొమరోలు మండలంలోని అంగన్వాడీ టీచర్లకు జ్ఞాన జ్యోతి ఎఫ్ ఎల్ఎన్పై ఆరు రోజులు పాటు ఇవ్వనున్న శిక్షణా తరగతులు, శిక్షణ తరగతుల కోర్సు డైరెక్టర్ మండల విద్యాశాఖ అధికారి 2 బొర్రా వెంకటరత్నం ఆధ్వర్యంలో మంగళవారం కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్ సమావేశపు హాలులో ప్రారంభమయ్యాయి. శిక్షణా తరగతులకు కొమరోలు మండలంలోని 75 అంగన్వాడి కేంద్రాలలో పనిచేస్తున్న టీచర్లు హాజరయ్యారు .వారికి ఆరు రోజులపాటు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చేందుకు ముగ్గురు రిసోర్స్ పర్సన్ లను నియమించారు. వారు శిక్షణా తరగతులకు హాజరైన అంగన్వాడీ టీచర్లకు 120 రోజుల సర్టిఫికెట్ కోర్స్కు సంబంధించిన జ్ఞాన జ్యోతి ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శిక్షణా తరగతులు కోర్సు డైరెక్టర్, ఎంఈఓ 2 బొర్ర వెంకటరత్నం, కొమరోలు ప్రభుత్వ హైస్కూలు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అశ్విని కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంతకుమారి హాజరై శిక్షణా తరగతులను ప్రారంభించారు. అనంతరం రిసోర్స్ పర్సనల్గా నియమించబడిన పి అనిల్, సురేంద్ర, శ్రీను అంగన్వాడి టీచర్లకు ప్రీటెస్ట్ బేస్ లైన్ అసెస్మెంట్ ,120 రోజుల కోర్సు పరిచయం, బాల్య సంరక్షణ, విద్య, ఇటీవల వచ్చిన పాలసీలు, పిల్లల అభివృద్ధి, సమగ్రాభివృద్ధి, శారీరక అభివృద్ధి కృత్యాలు, భాషాభివృద్ధి క్రుత్యాలు, మేధాభివృద్ధి కృత్యాలు, సృజనాత్మకత, సామాజికత, భావోద్వేగ అభివృద్ధి, ఈసీసీఈ కోసం సామాజిక కార్యక్రమాలు, పాఠశాలల సంసిద్ధత, భౌతిక మరియు సౌందర్య అభివృద్ధికి సంబంధించిన అసెస్మెంట్, భాష, అక్షరాస్యత అభివృద్ధి, సామాజిక భావోద్వేగఅభివృద్ధికి సంబంధించిన అసెస్మెంట్, తదితర అంశాలపై ఆరు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నారు. ఈనెల 18 తేదీ నుంచి ప్రారంభమైన శిక్షణా తరగతులు ఈనెల 25వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగున్నర వరకు శిక్షణా తరగతులు కొనసాగుతాయని, మధ్యలో రెండు రోజులపాటు విరామం ఉంటుందని, శిక్షణ తరగతుల సందర్భంగా ప్రతిరోజు సాయంత్రం 3:15 నుంచి ధ్యాన కార్యక్రమం ఉంటుందని శిక్షణ తరగతుల కోర్స్ డైరెక్టర్ బొర్ర వెంకటరత్నం తెలిపారు, కావున అంగన్వాడీ టీచర్లందరూ శిక్షణ తరగతులలో పాల్గొని శిక్షణా తరగతులు నేర్చుకున్న అంశాలను అంగన్వాడీ కేంద్రాలలో అమలు చేసి ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని కోరారు. ఆ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ అనిల్, సురేంద్ర, శ్రీను, సిఆర్పిలు రామంజి, పుల్లయ్య, ఆదినారాయణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### తెలుగుదేశ కూటమి ప్రభుత్వంతోనే

## ముస్లింల అభివృద్ధి అన్ని విధాల సాధ్యం

### జిల్లా దేశం పార్టీ మైనారిటీ నేత రసూల్ స్పష్టం



**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 18 :** రాష్ట్రంలోని తెలుగుదేశం కూటమి ప్రభుత్వంతోనే ముస్లింల అభివృద్ధి అన్ని విధాలా సాధ్యపడుతుందని జిల్లా తెలుగుదేశం పార్టీ మైనారిటీ విభాగపు అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ చెప్పారు మంగళవారం ఆయన పొదిలిలో మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల పట్ల చంద్రబాబు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఎన్నికల హామీలను నెరవేర్చే దిశగా మరో కీలక నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎం డి ఫారుక్ విశేష కృషితో, రాష్ట్రంలోని మసీదులకు చెందిన ఇమామ్లు, మౌజనులకు గౌరవ వేతనం విడుదల చేయడం జరిగిందన్నారు 45 కోట్ల రూపాయలు ఇందుకోసం ప్రభుత్వం విడుదల చేస్తుందన్నారు ఒక్కొక్క మసీదుకు ఇందుకోసం 15 వేల రూపాయలు గౌరవ వేతనం అందజేయనున్నారని రసూల్ చెప్పారు రాష్ట్ర వక్ బోర్డు ద్వారా నిధుల పంపిణీకి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన తెలిపారు రంజాన్ మాసం ప్రారంభం కానున్న దృష్ట్యా చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాష్ట్రంలోని ఇమామ్ లు, మౌజనుల కుటుంబాలకు ఎంతగానో మేలు చేస్తుందన్నారు ముస్లిం మైనార్టీల కు చెందిన ఇమామ్ లు, మౌజన్లకు గౌరవ వేతనంకు సంబంధించిన నిధులు విడుదల చేయడం పట్ల రసూల్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో పాటు మైనార్టీ శాఖ మంత్రి ఫరూక్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జి.సి.మెంబరుగా రెవ.డా:ధనరాజ్ గద్దె ఎన్నిక



**గుడ్లూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 18 :** కందుకూరు ఏ.బి.యం. కాంపౌండు నందు జరిగిన రామాయపట్నం బాప్టిస్ట్ ఫీల్డ్ అసోసియేషన్ ద్వారా జనరల్ కౌన్సిల్ మెంబర్గా రెవ.డా: ధనరాజ్ గద్దె ఎన్నికను ఎలక్షన్ కమిటీ ధృవీకరించడమైనది. ఈ ధృవీకరణను ఫీల్డ్ అధ్యక్షులు రెవ.గిరి రమేష్ పేరును ప్రకటించగా, సెక్రటరీ రెవ.రమేంద్ర బలపరిచినారు. ఈ కార్యక్రమమునకు నరల్ కౌన్సిల్ మెంబర్ బలపరచిన ఏ.బి.ఎఫ్.ఎం.యస్ మరియు తెలుగు బాప్టిస్ట్ చర్చ్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు పులుకూరి సుజయ్ కు ప్రత్యేక ధన్యవాదాలు కౌన్సిల్ మెంబర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పాస్టర్ రెవ.పిచ్చయ్య, సహాయక కార్యదర్శి రెవ, జడ నవీన్, కోశాధికారి రెవ.జి.జాన్, సహాయక కోశాధికారి జె.చినబాబు, ఎక్జిక్యూటివ్ మెంబర్లు టి.వేవ కృపావరం, ఆర్.నాగేశ్వరరావు ఎన్నికలో పాల్గొన్నారు. సమస్థ అభివృద్ధికి సర్వదా కృషి చేస్తానని నరల్ కౌన్సిల్ మెంబర్ రెవ.డా:ధనరాజ్ గద్దె పేర్కొన్నారు.

## రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులు పాటించాలి

### వ్యవసాయ సహాయ సంచాలకులు బాలాజీ నాయక్




**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 18 :** రైతులు ఆధునిక సస్య రక్షణ పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించుకోవాలని దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు బాలాజీ నాయక్ కోరారు మంగళవారం నాడు మండలంలోని కుంచేపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏడిఏ బాలాజీ నాయక్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయపరంగా ఎటువంటి సమస్యలు ఉన్నా, వెంటనే వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యల్ని పరిష్కరించుకోవాలని సూచించారు. అలాగే జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మాట్లాడుతూ ఉద్యానవన పంటలకు సంబంధించిన పలు విషయాలను రైతులకు వివరించారు అనంతరం కుంచెపల్లి గ్రామంలో రైతులు సాగుచేసిన పంటలను పరిశీలించి, ఆయా పంటల్ని సంరక్షించుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి షేక్ జైను లాబ్దిన్, మండల ఉద్యానవన శాఖ అధికారి డి.సంధ్య, వ్యవసాయ, ఉద్యానవన శాఖలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

## 19న కొమరోలు చత్రపతి శివాజీ టాలెంట్ టెస్ట్ పోటీలు

### కొమరోలు పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఉదయం తొమ్మిది గంటల నుంచి పది గంటల వరకు టాలెంట్ టెస్ట్ నిర్వహణ

### 7, 8, 9 తరగతిలో విద్యార్థులు టెస్టులో పాల్గొనేందుకు అర్హులు



**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 18 :** ఛత్రపతి శివాజీ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 19వ తేదీన కొమరోలు ఛత్రపతి శివాజీ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లుగా నిర్వాహకులు ఎస్బి ఓ లక్ష్మీనారాయణ జాజం రమేష్, బ్రదర్స్ తెలిపారు.టాలెంట్ టెస్ట్ లను కొమరోలు లోని పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు నిర్వహిస్తామని, 7, 8, 9 తరగతుల విద్యార్థులు టాలెంట్ టెస్టులో పాల్గొనేందుకు అర్హులని వారు తెలిపారు.పోటీల్లో పాల్గొనే విద్యార్థులు 10 రూపాయల ప్రవేశ చెల్లించవలసి ఉంటుందని వారు చెప్పారు పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామని, కావున ఈ చదవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## అగ్ని ప్రమాదంలో పూర్తిగా ఇల్లు కాలిపోయిన విద్యార్థినికి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి 10వేల ఆర్థిక సహాయం



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 18 :** జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి మంగళవారం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. కంటి అద్దాల పంపిణీ కార్యక్రమంలో అద్దాలు తీసుకోవడానికి వచ్చిన వెంకట వసంతను జిల్లా కలెక్టర్ అమ్మా ఈరోజు స్కూలుకు యూనిఫామ్ వేసుకుని రాలేదు ఎందుకని అడిగారు వెంటనే విద్యార్థి బాపట్లలో అగ్నిప్రమాదంలో తమ ఇల్లు కాలిపోయిందని వేసుకోవడానికి యూనిఫామ్ లేదని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మనసు చలించిపోయి విద్యార్థిని వెంకట వసంతకు వారి కుటుంబానికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ , బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్, రెడ్డి, తహసిల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌తో బూచేపల్లి భేటీ



**కార్పొరేషన్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 18 :** తాడేపల్లిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని ప్రకాశం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ,దర్శి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై జగన్ తో చర్చించారు.

శ్రీ సద్గురు జీవన మూర్తి స్వామి జెండా ఉత్సవంలో

# గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే 'అన్నా'





**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 18 :** రాచర్ల మండలం అనుములపల్లె గ్రామంలో సోమవారం రాత్రి వైభవోపేతంగా సాగుతున్న అవదూత సద్గురు శ్రీ జీవనమూర్తి స్వామి వారి జెండా మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొని స్వామి వారి మఠంలో స్వామి వారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం మఠం. ప్రాంగణంలో స్వామి వారి జెండాను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అంతకు ముందుగా గ్రామానికి చేరుకున్న రాంబాబు కు ఉత్సవ కమిటీ ప్రతినిధులు, స్థానిక పెద్దలు, యువత సాదర స్వాగతం పలికారు.

# నేను ఎటువంటి దురాక్రమణాలకు పాల్పడలేదు

నా పూర్వీకుల ద్వారా సంక్రమించిన భూములనే న్యాయస్థాన ఆదేశాల ద్వారా రెవిన్యూ వారు స్వాధీనపరిచారు : కోట సుబ్రహ్మణ్యం



**పెన్ పవర్, ఫిబ్రవరి 18, అద్దంకి :** నియోజకవర్గంలోని మండల కేంద్రమైన సంత మాగులూరు రెవిన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 171/1లో భూములలో తను ఎటువంటి దురాక్రమణాలకు పాల్పడలేదని ఆ గ్రామానికి చెందిన కోట సుబ్రహ్మణ్యం తెలిపారు. 171/1లో తమ భూములను నకిలీ పత్రాలు సృష్టించి కోట సుబ్రహ్మణ్యం ఆక్రమించారని అరవపల్లి కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదుపై పత్రికలలో వచ్చిన కథనానికి కోట సుబ్రహ్మణ్యం వివరణ ఇచ్చారు. ఈ సర్వే నెంబర్లు తనకు వారసత్వంగా హక్కు కలిగినటువంటి య. 3.115 సెంట్లు భూమిని మాత్రమే తన ఖాతాలో రెవిన్యూ వారు నమోదు చేశారన్నారు. తన భూమిని స్వాధీనపరుచుకునేందుకు ప్రయత్నించుగా గతంలో కొందరు అడ్డు తగిలారని తాను న్యాయస్థానం ద్వారా గెలుచుకొనాన్నారు. న్యాయస్థాన ఆదేశాల మేరకే రెవిన్యూ అధికారులు తమ భూములకు హద్దురాళ్ళు చూపారని స్పష్టం చేశారు. తన భూములకు హద్దురాళ్ళు వేసే సమయంలో ప్రస్తుతం ఆరోపిస్తున్నటువంటి అర్వపల్లి కుటుంబీకులు కూడా ఉన్నారని తెలిపారు. కొంతకాలంగా సాగిన వివాదం సద్దుమణికి నా తరుణంలో గ్రామానికి చెందిన కొందరు తమ రాజకీయ ప్రాబల్యంతో ఎటువంటి హక్కులు లేని అర్వపల్లి వారిని తిరిగి ప్రేరేపించి తమ వారసత్వపు ఆస్తులను కోట సుబ్రహ్మణ్యం ఆక్రమించాడని ఫిర్యాదు చేయించారన్నారు.

తమ హక్కుభుక్తంలో ఉన్న మూడు ఎకరాల 11 సెంట్లుకు సంబంధించి పూర్తి వారసత్వ హక్కు పత్రాలు తన వద్ద ఉన్నట్టు సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. తనను అభాసపాలు చేసేందుకు తనపై ఆరోపణలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని సుబ్రహ్మణ్యం హెచ్చరించారు.

అర్వపల్లి వినతి పై విచారణ జరిపిస్తాం – తాసిల్దార్ రవిబాబు సంతమాగులూరు సర్వేనెంబర్ 171/1లో తమ వారసత్వ భూములను అన్యాక్రాంతముగా కోట సుబ్రహ్మణ్యం ఆక్రమించారని ఇచ్చిన వినతిపై విచారణ జరుపుతామని తహసిల్దార్ రవిబాబు తెలిపారు. న్యాయస్థాన ఆదేశాల మేరకు 171/1 సర్వే నెంబర్ లోని య 3.115 సెంట్లుకు కోటా సుబ్రహ్మణ్యం కు హద్దులు చూపించడం జరిగిందన్నారు. తాజాగా అర్వపల్లి కుటుంబీకులు ఇచ్చిన వినతి ద్వారా మొత్తం 171/1 సర్వే నెంబర్ లోని పూర్తి విస్తీర్ణాన్ని సమగ్ర విచారణ జరిపి ఆయా భూముల హక్కుదారులను నిర్దేశించి ఉన్నతాధికారులకు నివేదిక పంపనట్లు తహసిల్దార్ తెలిపారు.

## తాగునీరు పారిశుద్ధ్యానికి కేటాయింపులు పెంచాలి

– సిపిఎం డిమాండ్



**కార్పొరేషన్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 18 :** రూ 210.79 కోట్లతో రూపొందించిన ఒంగోలు కార్పొరేషన్ బడ్జెట్‌లో సంబంధించి దామాషా ప్రకారం తాగునీరు, పారిశుధ్యానికి నిధులు కేటాయించాలని సిపిఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం నాడు కౌన్సిల్ లో ప్రవేశపెట్టనున్న బడ్జెట్ పై ఆయన స్పందించారు. నగర శివారుల్లోని 16 కాలనీలలో రోజుకు 165 చొప్పున ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నా సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. తాగునీటి సరఫరా కు కేటాయించిన రూ. 2 కోట్లు సరిపోవవని, అదనంగా మరో రూ 2కోట్లు పెంచాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ లో రూపొందించినట్లు నీటి సరఫరాకు ఏటా రూ 5 కోట్లు ట్యాంకర్లకు ఖర్చు చేయడం కంటే ఆయా ప్రాంతాలకు శాశ్వత ప్రాతిపదికన పైప్ లైన్లు ఏర్పాటు చేయడం, ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి తద్వారా సమస్యకు పరిష్కారం చూపొచ్చన్నారు. పాలకవర్గం ఆ దిశగా కృషి చేయాలన్నారు. స్లమ్ ఏరియాలలో మౌలిక సదుపాయాల కోసం కేటాయింపులు నామ మాత్రంగా కేటాయించినట్లు పేర్కొన్నారు. పారిశుధ్య పనులకు సంబంధించి కార్పొరేషన్ పరిధి లో రోజూ ఉత్పత్తి అవుతున్న 135 టన్నులు చెత్త ను తొలగించడం లో వాహనాల మరమ్మత్తుల పేరుతో పూర్తిగా తొలగించడంలేదన్నారు. అయితే బడ్జెట్ లో రూ 4 కోట్లు కేటాయించడం పట్ల సందేహం వ్యక్తం చేశారు. ఇంత పెద్ద మొత్తం లో ఖర్చు చేస్తున్నా చెత్త పేరుకుపోవడం పట్ల అక్షేపణ వ్యక్తం చేశారు. గత మూడేళ్లుగా పని చేస్తున్న 150 మంది పారిశుధ్య కాంట్రాక్ట్ కార్మికులకు కేవలం రూ 12000 ఇస్తున్నారని, జీవో ప్రకారం 15 వేల రూపాయలు వేతనం చెల్లించాలన్నారు. తదనుగుణంగా నిధులు కేటాయించాలన్నారు. అలాగే నగరంలో మౌళికసదుపాయల అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

నిరుపేద కుటుంబానికి అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు

# డాక్టర్ బోనేని 20000 ఆర్థిక సహాయం

**మానవసేవయే మాధవసేవ అనే మదర్ తెరిసా సూక్తితో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు**

**రాష్ట్రం నలుమూలల వ్యాపించిన అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు**

**అభినందనలు అందుకుంటున్న బోనేనివెంకటేశ్వర్లు యాదవ్**




**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 18 :** కొమరోలు మండలం తాటిచెర్ల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి కుటుంబాన్ని ఆదుకున్న అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు యాదవును పలువురు అభినందిస్తున్నారు. కొమరోలు మండలం తాటిచెర్ల పంచాయతీలోని హసనాపురం గ్రామానికి చెందిన బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ గత దశాబ్ద కాలం క్రితం అమ్మ ఫౌండేషన్ స్థాపించి పలు రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేద నిరుపేదలు బడుగు బలహీన వర్గాలు వితంతువులు వికలాంగులు విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్నారు. గిద్దలూరు నియోజకవర్గం, ప్రకాశం జిల్లాకే పరిమితం కాకుండా అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో కూడా అమలు చేస్తున్నారు. దీనితో పలువురు వెంకటేశ్వర్లు యాదవును అభినందిస్తున్నారు. కాగా కొమరోలు మండలం తాటిచెర్ల గ్రామానికి చెందిన బొగ్గ వెంకట్రావు తీవ్ర అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నాడు. వెంకట్రావు కుటుంబ ఆర్థిక పరిస్థితి, అతని ఆవేదనను తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటేశ్వర్లు యాదవ్ తమ ఫౌండేషన్ లోని సభ్యులకు వివరించి సహాయాన్ని కోరారు. దీనితో సభ్యులందరూ దయార్థ హృదయంతో, ఉదారంగా విరాళాలు అందజేశారు .ఆమెకు దాతర సహకారంతో అందిన 20,000 రూపాయలను వెంకటేశ్వర్లు యాదవ్ అనారోగ్యంతో బాధపడుతున్న బొగ్గ వెంకట్రావు కు మంగళవారం అందజేసి ఆరోగ్యపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. తమ ఆర్థిక పరిస్థితిని, కష్టాలను తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ సభ్యులు తమకు ఆర్థిక సహాయం అందజేసి ఆదుకున్నందుకు వెంకట్రావు అతని కుటుంబం మ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటేశ్వర్లు యాదవ్ కు, కార్యవర్గ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఆ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పందనబోయిన భూపాల్, కార్యవర్గ సభ్యులు కాశీరావు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల నిర్వహణపై తీరుతెన్నులు భేష్!

ఏకెయు రిజిస్టర్ ప్రొఫెసర్ బి.హరిబాబు





**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 18 :** పట్టణంలోని శ్రీ వివేకా డిగ్రీ కళాశాలలో జరుగుతున్న ఆంధ్రకేసరి యూనివర్శిటీ ఎం.బి.ఏ మూడో సెమిస్టర్ పరీక్షా కేంద్రాన్ని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించి యూనివర్శిటీకి మంచిపేరు తీసుకొని రావాలని నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులు పరీక్షలను వ్రాస్తున్న విధానాన్ని ఆయన నిశితంగా పరిశీలించారు. అనంతరం పరీక్షా నిర్వాహకులకు ఆయన పలు సూచనలను చేశారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా, సక్రమంగా పరీక్షలు నిర్వహిస్తూ ఉండటంతో ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. పట్టణంలోని ఓ వి రోడ్ లో ఉన్న శ్రీ వివేకా డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రంలో ఎంబీఏ కస్టమర్ రిలేషన్ షిప్ మేనేజ్ మెంట్ మూడో సెమిస్టర్ పరీక్షలను తీరుతెన్నులను పరిశీలించారు. మొదటి, మూడవ సెమిస్టర్ ఈనెల 10 తేదీ నుంచి 20 వరకు పరీక్షలు జరుగుతున్నాయని చెప్పారు. నోడల్ సెంటర్ పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ తెలియజేశారు. ఏ కే యూ అబ్జర్వర్ డాక్టర్ సయ్యద్ ఆసిఫ్ ఉద్దీన్, చీఫ్ డిపార్ట్మెంట్ డి. శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ అబ్బూరి వెంకటేశ్వర్లు ఉన్నారు.

శ్రీశైల మందిరం.. శ్రీ మల్లికార్జునం..

# శ్రీశైల మహా పుణ్యక్షేత్రాన్ని చూసొద్దాం రండి


## ఈ నెల 19 నుండి మార్చి రెండో తేదీ వరకు బ్రహ్మోత్సవాలు



**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఫిబ్రవరి 18 :** 12 జ్యోతిర్లింగాలలో ఒక్కరైన శ్రీ మల్లికార్జున స్వామికి,18 మహాశక్తులలో ఒకరైన శ్రీ భ్రమరాంబ దేవికి నిలయమైన శ్రీశైల మహా క్షేత్రం భూ మండలానికి నాభిస్తానమని పురాణాలు చెబుతున్నాయి. కురుక్షేత్రంలో లక్షల కొలది దానం ఇచ్చిన ,రెండు వేల సార్లు గంగ స్నానం చేసిన, నర్మదా నది తీరంలో భూకాలం తపస్సు ఆచరించిన ,కాశీ క్షేత్రంలో లక్షల సంవత్సరాలు నివసించిన ఎంత పుణ్యం లభిస్తుందో అంతటి మహా పుణ్యం శ్రీశైలం మల్లికార్జున స్వామిని ఒకసారి దర్శించినంతనే కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. శ్రీశైల శిఖరం దృశ్య పునర్జన్మల విద్యతే. శిఖర దర్శన మాత్రాన అనంతమైన పుణ్యాన్ని సంతరించి పెట్టి పునర్జన్మ నుండి ముక్తిని కలిగించే ఈ క్షేత్రాన్ని దర్శించడం బహుజన్మల పుణ్యఫలం అంటారు. పౌరాణిక విశిష్టత పాటు చరిత్రగా విశేషాలతో విద్యార్థి చెందిన మహా పుణ్యక్షేత్రం



శ్రీశైలం. వైభవ్వేత్తమైన చరిత్రను సొంతం చేసుకున్న సిరిగిరి, శ్రీగిరి, శ్రీ పర్వతం శ్రీశైలం అనే వివిధ పేర్లతో పిలుస్తున్నారు. సామాన్యులకు మల్లన్నగా కీర్తించబడుతున్నారు శ్రీ మల్లికార్జునుడు. శ్రీ మల్లికార్జునడు శతాబ్దాల నుంచి ప్రఖ్యాతశైవకేంద్రముగా ఎందరో రాజులు, రాణులు, సామంతులు, సంపన్నులు, సామాన్యులు సైతం శ్రీశైలం ఆదోని సేవించి తమ ఘనతను చాటుకుంటున్నారు. ఆంధ్ర ప్రాంత పాలకులైన శాతవాహనులు మొదలు ఇక్ష్వాకులు, పల్లవులు, విష్ణు కుండీలు, కదంబులు, చోళులు, రాష్ట్ర కుటులు, చాళుక్యులు, కాకతీయులు, రెడ్డి రాజులు, విజయనగర ప్రభువులు, చత్రపతి శివాజీ వంటి వారందరూ ప్రాపకముతో ఈ క్షేత్రము సంయుక్త స్థాయి పొందింది. ఇంతటి ఘనత ఉన్న శ్రీశైలంనకు దిగన ఉన్నదీ పెద్దదోర్నాల. ఇక్కడ కూడా ఓం నమశ్శివాయ హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తులు శివనామస్మరణ మారుమోగుతుంది.లక్షల మంది భక్తులు ఈ మార్గాన వెళ్లడంతో దోర్నాల దిగో శ్రీశైలం గా మారింది. ద్వాదశి జ్యోతిర్లింగ క్షేత్రం లలో శ్రీశైలం రెండవది. ఇక్కడ పరమశివుడు జ్యోతిర్లింగ స్వరూపుడై వెలియడం వెనక పురాణ గాథ ఇలా ఉంది. విగ్నేశ్వరునికి, స్కందనికి రుద్ర గణాధిపత్యం కోసం జరిగిన పందెంలో విగ్నేశ్వరునికి విజయం వరించింది. అన్నగారు కేవలం తల్లిదండ్రులకు ప్రదక్షిణం చేసి ఆ పదవిని సంపాదించుకున్నాడని తెలుసుకున్న స్కందూడు అలకతో కైలాసానికి విడిచి శ్రీశైలం కౌన్సిపర్వతంపై ఆసీనుడే కాళ్ళను మంత్రబుద్ధముగా బంధము చేసుకొని కూర్చుండిపోయాడు. పార్వతీ పరమేశ్వరుల కోరికపై నారదుడు స్కందని వద్దకు వచ్చి ఎన్ని విధాలుగా నచ్చచెప్పిన ఫలితం కనిపించలేదు, అలకమానలేదు.




అలక వీడని కుమారుని కోసం స్వయంగా పార్వతీ పరమేశ్వరులు వచ్చారు. తల్లి ఎంత బ్రతిమాలిన స్కందుడు రాలేదు. కుమారుడి చెడబాటు భరించలేని పరమేశ్వరి పుత్రవాత్సల్యంతో శ్రీశైలంలోని శక్తి పీఠము నందు స్థిర నివాసం ఏర్పరచుకొని "భ్రమరాంబిక" గా ప్రసిద్ధి చెందింది. భార్యను కుమారుని వదిలి వెళ్ళలేని పరమేశ్వరుడు శ్రీశైలం నందు జ్యోతిర్లింగా స్వరూపుడే వెలిశాడు. ఈ విషయము తెలుసుకున్న దేవతలు శ్రీశైల క్షేత్రం వచ్చి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించి అర్చించారు. ఆనాటి నుంచి కాముంచా పర్వతం పైనున్న స్కందుని శ్రీశైలం శిఖరం పై ఉన్న శివపార్వతులు కనులారా చూసుకుంటూ ఉన్నారని లోక ప్రసిద్ధమైనది. తర్వాత విగ్నేశ్వరుడు అక్కడికే వచ్చి స్థిరనివాసం ఏర్పరచుకొని "సాక్షి గణపతి" పేరుతో భక్తులను అనుగ్రహిస్తున్నారు. ఇక్కడి శివుడు మల్లికార్జునుడు గా పేరు పొందారు. ఈ ప్రాంత రాజచంద్రగుప్తుడు ఈయన ఏకైక కుమార్తె చంద్రావతి. ఈమె





నిత్యము మల్లెలతో మాల కట్టి స్వామికి సమర్పించేది. ఓ రోజు స్వామి కరుణించి కుమారి! నీ భక్తికి మెచ్చాను, ఏదైనా వరము కోరుకో అన్నారు. స్వామి! ఈ మల్లెమాల శాశ్వతముగా నీ కంఠము నందు అలంకరించబడాలి. నీ జటాజూటమునందు అర్థ చంద్రకృతిలో ఉండే ఒక మల్లెమాలను నా స్వహస్తాలతో అలంకరించాలని ఉందని మనసులో మాట చెప్పింది. ఆమె భర్తకి భక్తుడైన పరమశివుడు ఆమె ప్రార్థనను మన్నించి కుమారి! నీకు, నాకు ఉన్న పుత్రికానుబంధం శాశ్వతముగా నిలుచుటకు నేను మల్లికార్జున గా భక్తులను అనుగ్రహిస్తానన్నారు. ఆనాటి నుంచి శ్రీశైలంలో జ్యోతిర్లింగ స్వరూపంలో వెలసిన శివుడిని భక్తులు మల్లికార్జునుడిగా కొలుస్తున్నారు. ఇంతటి విశిష్టత కలిగిన శాతవాహనుల కాలంలో



నాశిక్ శాసనములో సిరిధాన్ పేరుతో శ్రీశైలం ప్రస్థానంలో ఉంది. అనంతరం ఇక్ష్వాకులు వెలువడి నుంచి పల్లవులు పాలనకు వచ్చింది. 450–570 కాలంలో విష్ణు కుండీలు, ఆరవ శతాబ్దంలో రేనాటి చోళులు, ఎనిమిదవ శతాబ్దంలో రాష్ట్ర కూటులు,1132–62 మధ్యకాలంలో వెలనాటి రాజు శ్రీశైలం ఆలయ గోపురానికి శిఖరాలను అమర్చారు. ఈ క్షేత్ర ప్రారంభానికి విశేష కారకులైన కాకతీయుల లో రెండవ ప్రోలా రాజు సందర్శించారు. ప్రతాపరుద్రుడు భార్యతో సహా తులాభారం తూగి ఆ ధనాన్ని స్వామికి సమర్పించారు.గణపతి దేవుడు ప్రతి ఏడాది 12 బంగారు నాణ్యాలు ఈ క్షేత్రం అభివృద్ధికి ఖర్చు చేశారని చెబుతారు. గణపతి దేవుని సోదరి మహిళాదేవి స్వామి వారి ఆలయాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా ఈనెల 19 నుండి మార్చి రెండో తేదీ వరకు శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో తెలిపారు

# పలుకూరులో పొలం పిలుస్తుంది



**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 18 :** మండలంలోని పలుకూరు మహాదేవపురం గ్రామంలో మండల వ్యవసాయాధికారి వి.రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడిఏ) కందుకూరు పి.అనసూయ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వం సహకారంతో ప్రతి రైతుకి ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్య ఇవ్వడం ద్వారా వ్యవసాయాన్ని సులభతరం చేసి పారదర్శకంగా సేవలను అందించడం కోసం చేయబడుతున్న బృహ హత్కరమైన రైతు ప్రత్యేక గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం అని తెలియజేసారు, కావున రైతులు మీ సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి రైతు ఆధార కార్డు,పట్టాదారు పాసు పుస్తకాలు, మొబైల్ నెంబర్ తీసుకొని ప్రత్యేక పోర్టల్ లో అన్ని వివరాలు నమోదు చేసుకుని ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్య పొందవచ్చునని, తద్వారా రాబోయే రోజుల్లో వ్యవసాయ శాఖ ద్వారా వచ్చే వివిధ రకాల పథకాలు,రాయితీలు, పిఎం కిసాన్,అన్నదాత సుఖీభవ, యంత్ర పరికరాలు, పంటల బీమా, పెట్టుబడి రాయితీలు, తదితర పథకాలను సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు, మండల వ్యవసాయాధికారి వి రాము మాట్లాడుతూ రైతులు అందరూ తప్పనిసరిగా రబీ సీజన్లో వేసిన ప్రతి పంటను పంట నమోదు చేసుకోవాలని అలాగే కెవైసి చేసుకోవాలని కోరారు.తదుపరి పలుకూరు గ్రామంలో వేసిన వరి పంట రకం ఎన్ ఎల్ ఆర్ 33892 పరిశీలించి గాలిలో తేమ శాతం ఎక్కువగా ఉండటం వల్ల మాని పండు తెగులు సోకిందని దీని నివారణకు చిరు పొట్ట లేదా వెన్ను దశలో ప్రాపికొనజోల్ 200 మి. లీ. ఒక ఎకరానికి వారం వ్యవధిలో రెండు సార్లు సాయంత్రం వేళలో పిచికారి చేయాలి అని సూచించారు. పలుకూరు ప్రకృతి వ్యవసాయ హెల్త్ & న్యూట్రిషన్ (ఐసిఆర్ పి)సిబ్బంది ఏ.శ్రీలక్ష్మి మాట్లాడుతూ సేంద్రియ పద్ధతులతో పండించిన పంటలు మరియు కిచెన్ గార్డెన్ ద్వారా మేలైన ఆహారం తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు.పై కార్యక్రమంలో రెండు గ్రామాల గ్రామ ఉద్యాన సహాయకురాలు వ్యవసాయ సహాయకులు ఐ. బ్రాహ్మణి, షేక్ నజీర్ భాష, పశు వైద్య సహాయకులు కె వి చైతన్య, పి.శరణ్య కుమారి,పలుకూరు ఎంపిటిసి స్వర్ణ పున్నయ్య,గ్రామ పెద్ద నార్నే రోశయ్య, రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# నాటు సారా తయారీపై ఉక్కు పాదం

**- 19న నవోదయం 2 కార్యక్రమంలో పాల్గొననున్న ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

**- ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఖాజా మొహిద్దీన్ వెల్లడి**



**కార్పొరేషన్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 18 :** నాటు సారాను పూర్తిగా అరికట్టి దానిపై ఉక్కు పాదం మోపెందుకు రాష్ట్ర ప్రభుత్వం నవోదయం2 అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఖాజా మొహిద్దీన్ వెల్లడించారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం ఉదయం 8:30 గంటలకు నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా నవోదయం కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని ఖాజా మొహిద్దిన్ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం దుకాణాల ద్వారా క్వాలిటీ మద్యాన్ని అందిస్తూ ప్రజలకు ఎలాంటి అనారోగ్యం కాకుండా ఉండేందుకు చర్యలు చేపట్టిందని అన్నారు. నాటు సారా తాగటం ప్రజలకు ఎంతో హానికరమైనదని దానిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి ఒక ఉద్యమంగా నాటుసారాను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్ళేందుకు బుధవారం జరిగే కార్యక్రమంలో వెయ్యి మంది విద్యార్థులచే ప్రత్యేక క్యాంపెయిన్ కళాకారులచే కళారూపాల ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎస్పీ కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి నాటు సారా తాగడం మూలంగా వచ్చే అనర్థాలపై అవగాహన కల్పించి దానివల్ల నష్టాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ముఖ్య ఉద్దేశంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి బాపట్ల, నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సంబంధించిన అధికారులు పాల్గొంటారని వారు తెలిపారు. ప్రధానంగా నాటు సారా తయారీలో పాత ముద్దాయిలను పిలిపించి వారికి దీనిపై అవగాహన కలిగించి వారికి ఉపాధి చూపించే విధంగా చర్యలు చేపట్టడం, ప్రజల్లో మంచి అవగాహన కలిగించేందుకు వారి ద్వారా కూడా ప్రచారం చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఒక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని కూడా చేపడుతుంది అన్నారు. శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి సహకారంతో కొన్ని ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయని వారు తెలిపారు. నవోదయం2 కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# పొదిలిలో ఘరానా మోసం

**చిట్టీల పేరుతో కోటి రూపాయలకు పైగా ప్రజలకు టోకరా**

**లబోదిబో మంటున్న బాధితులు**

**పోలీసుల అదుపులో మోసగించిన మహిళ**



**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 18 :** చీటీల పేరుతో ఒక మహిళ ప్రజలను మోస గించిన సంఘటన పట్టణంలో వెలుగు చూసింది. పట్టణం లోని జూనియర్ కళాశాల రోడ్డులో చిన్న వ్యాపారం నిర్వ హిస్తున్న ఒక మహిళ ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పుకొని చీటీల వ్యాపారం ప్రారంభించింది సదరు మహిళ భర్త సమాజంలో గుర్తింపు పొందిన వ్యక్తితో పాటు ప్రభుత్వ ఉద్యోగి కావడంతో నమ్మిన పలువురు ఆమె దగ్గర చీటి పాటల్లో చేరారు అయితే చీటీలు పూర్తయినప్పటికీ సదరు వ్యక్తులకు నగదు ఇవ్వకుండా ఆ మహిళ కుంటి సాకులతో వెళ్లదీస్తోంది సదరు మహిళ ప్రవర్తన అనుమానం రావడంతో పాటు, ఆమె గుట్టుచప్పుడు కాకుండా షాపును ఖాళీ చేస్తుండటంతో కొందరు వెళ్లి ఆమెను నిలదీశారు, అయితే ఆమె మాటలు పొంతన లేకపోవడంతో సదురు మహిళను నిర్బంధించి పోలీసులకు సమాచారం అందించారు దీంతో పోలీసులు ప్రజలను మోసగించాబోయిన మహిళను అదుపులో తీసుకున్నారు అలాగే ఈ సంఘటన వల్ల సోమవారం రాత్రి పోలీస్ స్టేషన్ వద్ద రోదనలు మార్మోగాయి సదరు మహిళ భర్త ప్రభుత్వ ఉద్యోగి కావడంతో తాము మోసపోయామని బాధితులు వాపోయారు ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని బాధితులు పోలీసులను మొరపెట్టుకున్నారు ప్రస్తుతం పొదిలి పోలీసులు అదుపులో తీసుకున్న మహిళలు విచారిస్తున్నట్లు సమాచారం.

# ప్రజల వద్దకే పాలన-అర్ధవీడు ప్రజా దర్బార్‌లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల







**అర్ధవీడు, పెన్ పవర్, ఫిబ్రవరి 18 :** ప్రజల వద్దకే పాలన ద్వారా ప్రజా సమస్యలను పరిష్కారం చేయటమే ప్రభుత్వ లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. మంగళ వారం ఉదయం అర్ధవీడు ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మండలంలోని గ్రామ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొనుచున్న రెవిన్యూ, విద్యుత్, త్రాగునీరు, పారిశుధ్య సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ గ్రామాల్లోని సమస్యలను సత్వరమే పరిష్కారం చేయాలన్నారు. కంభం నుండి పాపినేనిపల్లె వరకు డబల్ రోడ్డు నిర్మాణం కొరకు 15 కోట్లు ప్రతిపాదనలు పెట్టామని అన్నారు. భూ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని రెవెన్యూ అధికారులు వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కోరారు ప్రజలకు మేలు చేసే కార్యక్రమం ప్రజా దర్బార్ అన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా వెలు గొండ జలాలను అర్ధవీడు మండలానికి అందించేందుకు కృషి చేస్తున్నానన్నారు. 2025 నాటికి వెలుగొండ జలాలు రాబోతు న్నాయన్నారు. అభివృద్ధిని చిరునామాగా ఎంచుకున్నామ న్నారు. అధికారుల భాగస్వామ్యం, సహకారం, అవసరమని అభి వృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ నరసయ్య, తహసీల్దార్ నాగార్జున రెడ్డి, మండల అధికారులు, మరియు ఎన్డయే కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అదాలత్‌కు విశేష స్పందన





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 18 :** ఒంగోలులో నిర్వహిం చిన విద్యుత్ అదాలత్ సిజిఆర్ఎఫ్ చైర్మన్ జస్టిస్ ఎన్. విక్టర్ ఇమ్మానుయేల్ అధ్యక్షతన జరిగింది. ఈ విద్యుత్ ఆదాలత్‌లో ఒంగోలు, నాగులుప్పలపాడు, కొత్తపట్నం, మద్దిపాడు, టంగుటూరు, సంతనూతలపాడు మండలాల పరిధిలోని వినియోగ దారులు విరివిగా పాల్గొని వారి విద్యుత్ సమస్యలను పరిష్కారం చేసుకున్నారు. విద్యుత్ అదాలత్‌కు 14 వరకు ఫిర్యా దులు రాగా తక్షణమే 4 సమస్యలను పరిష్కారం చేశారు. విద్యుత్ అదాలత్ లో కన్స్యూమర్ గ్రీవెన్స్ రిడ్రెస్సెల్ ఫోరం సాంకేతిక సంభ్యులు కె.వెంకటకృష్ణ, ఆర్థిక సభ్యులు ఆర్.సి.హెచ్.శ్రీనివాసరావు, ఇండి పెండెంట్ సభ్యులు ఎ.సునీత, ఒంగోలు ఆపరేషన్ సూపెరింటెం డింగ్ ఇంజనీర్ కట్టా వెంకటేశ్వర్లు, ఒంగోలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ మాకినేని హరిబాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఒంగోలు టౌన్ కే.వి.పి.రంగారావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రూరల్ టి.శ్రీకాంత్, ఒంగోలు డివిజన్ పరిధి లోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, రెవెన్యూ సిబ్బంది, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్ధవీడు, చీమలేటి పల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది



**అర్ధవీడు పెన్ పవర్ ఫిబ్రవరి 18 :** అర్ధవీడు, చీమలేటి పల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎడిఎ బాలాజీ నాయక్, మాట్లాడుతూ మండలంలోని రైతులందరూ ఆయా రైతు సేవ కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకుని11 అంకెల ఐడి నెంబర్ పొందాలని ఐడి నెంబరు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ వంటి అన్ని పథకాలకు అవసరమని, ఆధార్, పొలం పాసబుక్, ఫోన్ నంబర్‌తో రైతూసేవకేంద్రాలను సంప్రదించాలని తెలియజేయడం జరిగింది. హార్టకల్చర్ అధికారి డి స్వేత డ్రిప్ స్ప్రింక్లర్స్ రాయితీ లో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎఓ మహమ్మద్, గ్రామ వ్యవసాయ సహాయకులు మౌనిక రైతులు పాల్గొన్నారు.

## ఆర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు : జా కలెక్టర్ గోపాలకృష్ణ



ఆర్డీవో కె.లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 18 :** రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ స్పష్టం చేశారు. మంగళవారం ఒంగోలు ఆర్డిఓ కార్యాలయంలో ఆయన ఒంగోలు, కొత్తపట్నం, చీమకుర్తి, సంతనూతలపాడు, నాగులుప్పల పాడు మండలాల తహసీల్దార్లతో ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలు, వాటి కేటగిరీలు, వాటి పరిష్కారానికి చేపట్టిన చర్యలు, పురోగతిపై సమీక్షించారు. రెవెన్యూ సదస్సులను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించినందున ఆ సదస్సులలో వచ్చిన అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా సహేతుక పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో కె.లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.


బిఏఎస్ఎఫ్ కంపెనీ మందులు

## మామిడి రైతులకు ఎంతో మేలు

**అధిక దిగుబడి బిఎస్ఎఫ్ కంపెనీతో సాధ్యం.**

**మామిడిపంట రైతులకు అవగాహన కల్పించిన బిఎఎస్ఎఫ్ కంపెనీ ప్రతినిధులు**





**గుడ్లూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 18 :** మామిడి పంటలు పండించే ప్రతి ఒక్క రైతు పంటపై అవగాహన కలిగి ఉండాలని.. మామిడి పంటలో దిగుబడి కోసం బిఏ ఎస్ఎఫ్ కంపెనీ పురుగు మందులు వాడితే అధిక దిగుబడి పొందవచ్చని బిఎఎస్ఎఫ్ రీజినల్ మేనేజర్ రాజేష్ పేర్కొన్నారు. బి ఏఎస్ఎఫ్ పురుగుమందుల కంపెనీ ఆధ్వర్యంలో గుడ్లూరు మండల కేంద్రం లో మామిడి పంట రైతులకు పంటపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బిఎఎస్ఎఫ్ కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ మామిడికాయ పంటలలో అధిక దిగుబడి రావాలంటే.. కేవలం బిఏ ఎస్ఎఫ్ కంపెనీ పురుగుమందులతో సాధ్యమన్నారు.బిఎఎస్ఎఫ్ పురుగుమందులు అన్ని పురుగుమందు దుకాణాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్ర మంలో బిఏఎస్ఎఫ్ ఒంగోలు టెర్రటరీ మేనేజర్ సుధీర్, కంపెనీ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలకు

# ఎన్నికైన కందుకూరు యువకుడు



**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 18 :** పట్టణంలోని సంతోష్ నగర్ కు చెందిన షేక్ అలీం స్వయం కృషి తో పట్టుదల గా జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పలువురు సంతోషాన్ని వ్యక్తం చేశారు. బి.టెక్ పూర్తి చేసి ప్రస్తుతం ఎం.టెక్ చదువుతున్న అలీం కందుకూరు వ్యక్తి కావడం అభినందనీయం అని సంతోష్ నగర్ వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల తన తల్లిదండ్రుల కృషి ఎంతో ఉందని అలీమ్ తెలిపారు.

# నక్షతో భూ ఆక్రమణలకు చెక్

**- ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు**

**- పట్టణ భూ రికార్డుల ఆధునీకరణ ప్రక్రియకు శ్రీకారం**



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 18 :** పట్టణ ప్రాంతాలలో స్థలాలు విలువ చాలా ఎక్కువగా ఉన్నాయని దానికి తోడు గత ప్రభుత్వం లో అనేక చోట్ల భూ ఆక్రమణలు జరిగాయని వాటి నుంచి నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నక్ష కార్యక్రమం బ్రుహత్ కార్యక్రమం అని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు అన్నారు. మంగళ వారం స్థానిక ఎన్‌టిఆర్ కళా క్షేత్రంలో నక్ష కార్యక్రమంపై అవగాహన సదస్సును నిర్వహించారు. భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, డిపార్ట్ మెంట్ ఆఫ్ ల్యాండ్ వారు పట్టణ భూ రికార్డులను ఆధునీకరించడం లక్ష్యంగా నక్ష ( నేషనల్ జియా స్పిపియల్ నాలెడ్జ్ టెస్ట్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హాబిటేషన్స్) క్రింద భారతదేశంలోని 152 నగరాలు, పట్టణాలను ఎంపిక చేశారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి 10 పట్టణ స్థానిక సంస్థలు ఎంపికయ్యాయి(ఏలూరు, కాకినాడ, మంగళగిరి, తడిపల్లి, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, కర్నూలు, తిరు, అనంతపురం, కుప్పం మునిసిపాలిటి).ఒంగోలు శాసన సభ్యులు, టిడిపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ నక్ష తో ఎవరి హక్కులు వారికి ఉండే విధంగా డిజిటల్ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్లో 10 నగరపాలక సంస్థలను నక్ష కార్యక్రమానికి ఎంపిక చేసిందని అందులో ఒంగోలు నగరపాలక సంస్థ కూడా ఉండడం ఎంతో సంతోషం అని చెప్పని ఆయన అన్నారు. కేంద్రం నుంచి ఈ స్కీం కింద సుమారుగా 30 కోట్ల నుండి 40 కోట్ల రూపాయల నిధులు వస్తాయని దాని ద్వారా నగరంలోని అన్ని ఇళ్ళను డిజిటల్ సర్వే చేసి నిక్షితమైన సమాచారాన్ని నిక్షిప్తం చేసి ఎవ్వరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఒక ఇంటికి ఆస్తి పన్ను వ్యత్యాసం ఉంటుందని ఆ అసమానతలు తొలిగేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. భూ సర్వే రీ సర్వే జరిగే విధంగా నగరాల్లో కూడా ఇలాంటి సర్వేలు నిర్వహించి దాని ద్వారా బుహక్కుదారులకు ఎలాంటి సమస్యలు ఇబ్బందులు లేకుండా చూసేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ఇది నేషనల్ డిజిటల్ గ్రాఫికల్ క్లాసిటీ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హేబినేషన్ క్రింద కేంద్ర ప్రభుత్వం రూపొందించిందని దీనివల్ల పట్టణ ప్రజలకు ఎంతో ఉపయోగ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రంలో


ఒంగోలు నగర పాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత, తదితరులు పాల్గొని నక్ష ముఖ్య లక్ష్యాలు, సర్వే అమలు పై దిశా నిర్దేశం చేశారు. ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్.కోడూరి వెంకటేశ్వర రావు,డి.డి సి.డి.యం.ఏ విజయవాడ అనిత, ఒడా ప్లానింగ్ అధికారి కె. బాబురావు, ఇన్ స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్, డిప్యూటీ మేయర్ -యం. సూర్యనారాయణ (బుద్ధ), కార్పొరేటర్లు, టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్స్, టి.పి.ఒ. బిల్డింగ్ ఇన్ స్పెక్టర్ వార్డు ప్లానింగ్ దిగ్యులేషన్ సెక్రటరీలు, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు, వార్డు రెవిన్యూ సెక్రటరీలు, పట్టణ ప్రముఖులు, ప్రజా నాయకులు, పట్టణ ప్రజలు కార్యక్రమానికి హాజరయ్యారు.

# అల్లినగరం ప్రభుత్వ విలేజ్ క్లినిక్ పనితీరు భేష్

**విలేజ్ క్లినిక్ ను సందర్శించి తనిఖీ చేసిన కొమరోలు పిహెచ్‌సీ వైద్యాధికారి చైతన్య దీపక్**

**రోగులకు మెరుగైన సేవలు అందిస్తున్న విలేజ్ క్లినిక్ సిబ్బందిని అభినందించిన వైద్యాధికారి**

**అందుతున్న సేవలు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్న రోగులు**



**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 18 :** కొమరోలు మండలం అల్లినగరం గ్రామ సచివాలయాల ప్రాంగణంలో గల విలేజ్ క్లినిక్ (వైద్య ఆరోగ్యశాఖ సబ్ సెంటర్) పనితీరు సంతృప్తికరంగా ఉన్నదని కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చల్లగాలి చైతన్య దీపక్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన అల్లినగరంలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి రికార్డు తనిఖీ చేశారు. ఆ సందర్భంగా రోగులకు అందుతున్న సేవలు గురించి రోగులను, సబ్ సెంటర్ పీహెచ్ సుప్రియను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. తనిఖీ సందర్భంగా డాక్టర్ చైతన్య దీపక్ రోగులకు పరీక్షలు నిర్వహించి సూచన సలహాలు ఇచ్చారు. అల్లినగరంలోని లేజీ క్లినిక్ లో ఎం ఎల్ హెచ్ పి సుప్రియ తో పాటు ఇద్దరు ఏఎన్ఎంలు, ముగ్గురు ఆశా కార్యకర్తలు పనిచేస్తున్నారు. ఆరోగ్య ఉప కేంద్రానికి సాధారణ రోజులలో రోజు సగటున 30 నుంచి 35 మంది రోగులు వస్తున్నారని సీజనల్ రోజులలో రోగుల సంఖ్య మరింత అధికంగా ఉంటుందని సుప్రియ తెలిపారు.వారికి అన్ని రకాల పరీక్షలు చేసి అవసరమైన మందులు పంపిణీ చేస్తున్నట్లుగా ఆమె తెలిపారు. ముఖ్యంగా బీపీ, షుగర్, జ్వరం, తదితర వ్యాధులతో బాధపడుతున్న రోగులు ఎక్కువగా వస్తున్నారని ఆమె చెప్పారు. అంతేగాక ప్రతినెల తొమ్మిదవ తేదీన గర్భవతులు ఉప కేంద్రానికి వస్తున్నారని, వారికి బీపీ, షుగర్, హెచ్‌బి తదితర అన్ని పరీక్షలతో పాటు బరువులు కొలిచి వారి ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు ఒక కేంద్ర సిబ్బంది తీసుకుంటున్నట్టుగా డాక్టర్ చైతన్య దీపక్ తెలిపారు తెలిపారు. ఆరోగ్య ఉపకేంద్రంలో తమకు మెరుగైన వైద్య సేవలను ఉన్నాయని, దీనితో తాము దూర ప్రాంతాలలోని వైద్యశాలలకు వెళ్లే అవసరం లేకుండా తమ గ్రామంలోని విలేజ్ క్లినిక్ ద్వారానే వైద్య సేవలు పొందుతున్నట్లుగా పలువురు రోగులు తెలిపారు. విలేజ్ క్లినిక్ పనితీరు పట్ల రోగులు సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా అల్లినగరంలోని ఆరోగ్య సబ్ సెంటర్ కొరకు ఆధునిక సౌకర్యాలతో నూతనంగా నిర్మించిన భవనం ఇంకా వైద్య ఆరోగ్య శాఖకు అప్పగించినందువల్ల సదరు భవనం గత ఏడాదికాలంగా నిరుపయోగంగా అలంకారప్రాయంగా ఉంటున్నది. అందువల్ల ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆ గ్రామంలోని గ్రామ సచివాలయ భవనంలోని గదులలో నిర్వహిస్తున్నారు . నూతన భవనం వాడుకలోనికి వస్తే తమ సిబ్బందికి రోగులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని డాక్టర్ చైతన్య దీపక్ అభిప్రాయపడ్డారు.

